సత్కారం



శ్రీహరిగౌడ్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ నందీశ్వరాలయం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గడ్డమీది శ్రీహరిగౌడ్‌ను ఆదివారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పీఆర్.నాగరాజు, వాసుగౌడ్, పీఆర్.ప్రవీణ్, రాంపల్లి మహేందర్‌గౌడ్, రాజేష్, మల్లేష్, రాములు, కృష్ణ, రాహుల్, ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో పాల్గొన్న నాయకులు

మల్కాజిగిరి: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా పంద్రంగి రుత్విక్ నియమితులయ్యారు. ఆదివారం మల్కాజిగిరిలో జరిగిన సమావేశంలో సెంట్రల్ కమిటీ సభ్యుడు బుచ్చిరెడ్డి ఆయన నియామకాన్ని ప్రకటించారు. రుత్విక్ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రులతో పాటు నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మండప నిర్వాహకులు తగిన సహకారం అందించాలని కోరారు

చెత్త డంపింగ్‌పై చర్యలేవి ?

- పట్టించుకోని సంబంధిత అధికారులు
- దుర్వాసన భరించలేక రోడ్డెక్కిన జనం
- డంపింగ్ యార్డు ఎత్తేయాలని ధర్నా

కుషాయిగూడ: కాప్రా, ఆదర్శనగర్‌లో సుమారు 4–5 ఏళ్ల క్రితం ఇళ్లలో సేకరించే చెత్తను డంప్ చేసే పాయింట్‌గా ఉండి, ప్రస్తుతం ఆదర్శనగర్ డంపింగ్ యార్డుగా మారింది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు ఏ మాత్రం తీసిపోకుండా మారిందని స్థానికులు వాపోతున్నారు. పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా మారి సమీప 15–20 కాలనీలు దుర్వాసనలో మగ్గుతున్నాయి. పలుసార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోవడంతో కాలనీవాసులు దిక్కుతోచని స్థితిలో రోడ్డెక్కారు. ఆదివారం పెద్దఎత్తున డంపింగ్ యార్డు వద్ద ధర్నా నిర్వహించారు.

ఆటో రిక్షాలతో మొదలై.. టిప్పర్ లారీలతో డంప్ చేసే స్థితికి..

ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను డంప్ చేసి అక్కడి నుంచి తరలిస్తామంటూ.. ఆదర్శనగర్‌లో డంపింగ్ యార్డును ప్రారంభించారు. స్థానికులు వ్యతిరేకించినా సర్దిచెప్పి అధికారులు డంపింగ్‌ను ప్రారంభించారు. ఆటోరిక్షాలతో డంప్ చేసే చెత్త కాస్తా.. ప్రస్తుతం టిప్పర్లు, లారీలతో డంప్ చేసే స్థాయికి చేరింది. దీంతో పరిసర ప్రాంతాలు పూర్తిగా అపరిశుభ్రంగా మారి కలుషితమవుతున్నాయి. దుర్గంధం, దుర్వాసనతో నిత్యం ఇబ్బందులు పడుతూ.. రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

ఇబ్బందులు పడుతున్న కాలనీలు..

ఆదర్శనగర్, సాయిరాంనగర్, శ్రీరాంనగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్, మారుతీ ఎన్‌క్లేవ్, వాసవీశివనగర్, న్యూ వాసవీనగర్, పద్మశాలిటౌన్‌షిప్, సోనియా గాంధీనగర్, గణేష్‌నగర్, మధురనగర్, ద్వారకపురికాలనీ, మీనాక్షినగర్, నాగార్జుననగర్ కాలనీ ప్రజలు నిత్యం దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.



వ్యర్థాలతో అపరిశుభ్రంగా మారిన పరిసరాలు

రోడ్డెక్కిన ప్రజలు..

అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో 15–20 కాలనీల ప్రజలు రోడ్డెక్కారు. ఆదివారం సుమారు మూడు గంటల పాటు చెత్తలారీలు, ఆటోరిక్షాలను అడ్డుకుని రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం లభించేలా చూస్తానని హామీ ఇచ్చారు. అప్పటి వరకు ఎలాంటి చెత్త లారీలు, ఆటోరిక్షాలను అనుమతించమన్న డిమాండ్‌తో ఆందోళన విరమించారు.

డంపింగ్ యార్డును ఎత్తేయాలి..



జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన చెత్త సేకరణ కేంద్రాన్ని డంపింగ్ యార్డుగా మార్చారు. ఆటో రిక్షాలతో మొదలైన చెత్త డంపింగ్ లారీలకు చేరింది. నిత్యం పదుల సంఖ్యలో లారీలు చెత్తను డంప్ చేయడంతో పరిసరాలు పూర్తిగా దుర్గంధ భరితంగా మారాయి. దీనివల్ల 18 కాలనీల ప్రజలు రోజూ సతమతమవుతున్నారు. అధికారులు, రాంకీ సంస్థ ప్రతినిధులు స్పందించి జనవాసాల మధ్య ఉన్న డంపింగ్ యార్డును వెంటనే ఎత్తేయాలి. ఆదర్శనగర్ డంపింగ్ యార్డు ఎత్తేసే వరకు మా పోరాటం ఆగదు.

– ఎంపల్లి పద్మారెడ్డి సీసీఎస్ ప్రతినిధి



డంపింగ్‌యార్డు ఎత్తేయాలని ధర్నా చేస్తున్న స్థానికులు

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన మేయర్



మంత్రి శ్రీధర్‌బాబుతో మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆదివారం బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, 12వ డివిజన్ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్ కలిసి రా చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. చెరువులోకి రసాయనిక వ్యర్థాలు రాకుండా ఉండేందుకు నాలా నిర్మాణం, సుందరీకరణకు నిధులు మంజూరు చేయాలని కోరమన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

ఆత్మీయ వీడ్కోలు..



సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ చక్రపాణి

ఉప్పల్: ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన ఎస్సైలు, ఏఎస్‌ఐలు, సిబ్బంది, అధికారులకు ఆదివారం ఉప్పల్ భగాయత్‌లోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం బాధ్యతాయుతంగా నిరంతరం ప్రజలతో సత్సంబంధాలు పెంచుకున్న అధికారులను ప్రజల ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. కమ్యూనిటీ పోలీస్ వ్యవస్థను మెరుగుపరచడానికి అధికారులు చేసిన కృషిని ఏసీపీ ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం బదిలీపై వెళ్లిన పోలీసులు సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీజ్ ఉత్సవాలు ప్రారంభం

బోడుప్పల్: బాలాజీహిల్స్ కాలనీలో బంజారా తీజ్ ఉత్సవ కమిటీ, బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో 9 రోజుల పాటు నిర్వహించే తీజ్ పండుగ ఉత్సవాలు శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. మొదటగా 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్యా సుమన్ నాయక్ నివాసంలో బంజార ఆడపడుచులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నానబెట్టిన గోధుమలను భజంత్రీలతో మండపం వద్దకు తీసుకెళ్లి తీజ్ పండుగను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 రోజులపాటు ఎంతో పవిత్రంగా పూజించే ఈ పండుగను బోడుప్పల్ ప్రాంతంలో ఉన్న బంజార కుటుంబ సభ్యులందరూ పాల్గొని వైభవంగా నిర్వహిస్తామన్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను ఆపాలి



లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో ఆందోళన చేస్తూ..

మల్కాజిగిరి: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ.. ఏబీసీ లాఫింగ్ క్లబ్ సఫిల్‌గూడ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సఫిల్‌గూడ మినీట్యాంక్‌బండ్‌పై నిరసన చేపట్టారు. క్లబ్ అధ్యక్షుడు వెంకటాచారి మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం సఫిల్‌గూడ నుంచి ఆనంద్‌బాగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. శివప్రసాద్, దుర్గ, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తొట్టెల ఊరేగింపు



తొట్టెల ఊరేగింపులో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ తొట్టెలతో పోతరాజుల విన్యాసాల మధ్య మల్లాపూర్‌లో తొట్టెలను ఊరేగించారు. అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో బోనాలను ఆరెపోచమ్మ అమ్మవారికి సమర్పించారు. ముఖ్యఅతిథిగా మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బోనాలు తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఎస్వీ శివకుమార్, పీఆర్.ప్రవీణ్, నెమలి అనిల్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు పర్నాటీ వెంకట్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శంకర్, పీజీ సుదర్శన్, జితేందర్, రఘు, గణేష్, అంజి, సందీప్, శ్రీను కార్తీక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనమహోత్సవాలు



విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి

బోడుప్పల్: శ్రీసాయి భవానీనగర్ కాలనీలో ఆదివారం శ్రీ స్ఫటిక లింగేశ్వర సహిత సీతారామాంజనేయ దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగ నిర్వహించిన శ్రీలక్ష్మీగణపతి ఆరాధన, స్థాపిత దేవతాహవనం, గర్త సంస్కారం, శ్రీస్పటికలింగ, పార్వతి, శ్రీ సీతారామ, లక్ష్మణ ఆంజనేయ, గణపతి, సుబ్రమణ్య, బలిపీఠ, శిఖర, నందీశ్వర, శకట, యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ధర్మకర్త జడిగె మంజుల రమేష్‌యాదవ్ దంపతులు పాల్గొనగా.. వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య ఈ వేడుకలను చేపట్టారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మందసంజీవ్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొత్త రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

‘జస్టిస్ ఫర్ డాక్టర్’..

కోల్‌కతా ఘటనపై నిరసన



గౌతంనగర్ : కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన అమానవీయమైన ఘటనను ఖండిస్తూ.. ఆదివారం ఎస్‌హెచ్ యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గౌతంనగర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ‘జస్టిస్ ఫర్ డాక్టర్’ అంటూ.. నినాదాలు చేస్తూ, గౌతంనగర్ చౌరస్తా నుంచి మల్కాజిగిరి చౌరస్తా వరకు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఎస్‌హెచ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు మహ్మద్ సమీ, హసన్, జునేద్, శ్రీను, వంశీ, మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, డాక్టర్ సుధాకర్, జగపతి, సుధాకర్, లయన్ హన్మంతరావు, పాండు, వెంకటేష్, శ్రీనివాస్, గణేష్‌యాదవ్, నవీన్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాఘవేంద్రుని 353వ ఆరాధనోత్సవాలు

మల్కాజిగిరి: మల్కాజిగిరిలోని రాఘవేంద్ర స్వామి మఠంలో నేటి నుంచి 23 వరకు స్వామివారి 353వ ఆరాధనోత్సవాలు జరుగుతాయని నిర్వాహకుల ప్రకటించారు. 19వ తేదీన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, ధ్వజారోహణం, 20న పూర్వారాధనలో కనకమహాపూజ, విశేష పంచామృతాభిషేకం, రాత్రి రథోత్సవం, 21వ తేదీన మధ్యారాధనలో భాగంగా అష్టాక్షర హోమం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, 22న ఉత్తరారాధనలో భాగంగా కనకపూజ, మహా రథోత్సవం మల్కాజిగిరి పురవీధుల్లో, 23వ తేదీన సుజ్ఞానేంద్రుల ఆరాధనతో స్వామివారి ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు స్పష్టం చేశారు.



వైభవంగా మహంకాళి బోనాలు

గౌతంనగర్ : గౌతంనగర్ డివిజన్ జయగిరి లక్ష్మీనరసింహ్మస్వామినగర్‌లోని శ్రీమహంకాళి, పోచమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం బోనాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక భక్తులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



ప్రత్యేక పూజల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



అమ్మవారిని దర్శించుకున్న రమణారెడ్డి



బోనంతో కార్పొరేటర్ మేకల సునీతాయాదవ్

గాయత్రిదేవి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: గాయత్రీనగర్ కాలనీలో ఆదివారం గాయత్రీ దేవి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాలు ప్రశాంతతకు నిలయాలుగా మారాలని, దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ ఇరుగు పొరుగు వారితో కలిసి మెలిసి ప్రశాంతమైన జీవితం గడపాలన్నారు. కార్పొరేటర్ కాటపల్లి లతారాంచంద్రారెడ్డి, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్‌రెడ్డి, గాయత్రీనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న నాయకులు

రామంతాపూర్ : వెంకట్‌రెడ్డినగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్‌రావు, సీనియర్ బీజేపీ నేత గడ్డం సాయి కిరణ్‌లు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ యువత సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలని సూచించారు. వెంకన్నగౌడ్, సోమశేఖర్‌గౌడ్, బాలకృష్ణగౌడ్, ఎల్లాచారి, సోమయ్య, మల్లేష్‌గౌడ్ గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కుషాయిగూడ : బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను చర్లపల్లి, మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లలో ఘనంగా నిర్వహించారు. హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాంప్రదీప్ ముత్యం వెంకన్న, కృష్ణగౌడ్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

◆ ఈసీఐఎల్ చౌరస్తాలో పాండాల శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడసంఘం ప్రతినిధులు సంకూరి శ్రీనివాస్‌గౌడ్, పనగట్ల చక్రపాణిగౌడ్, బాబుగౌడ్, తాళ్ల ఆనంద్‌గౌడ్, కిషోర్‌గౌడ్, శ్రీనివాస్, రఘుపతి, ప్రేమ్, వెంకటేష్, రాంచందర్, దినేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ : సర్వాయి పాపన్నగౌడ్ 374 జయంతిని పురస్కరించుకుని చెంగిచర్లలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మాజీ ఉపసర్పంచ్ కొత్త రవిగౌడ్, కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ నియోజకవర్గ బీ– బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుకాంత్‌గౌడ్, చెంగిచర్ల గౌడ సంఘం అధ్యక్షులు బత్తిన శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ డిపో వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ 374వ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్ హాజరై పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. ఆనాటి పాలకులకు వ్యతిరేకంగా పోరాడి వెన్నుచూపని వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్తస్రవంతి కిషోర్, కార్పొరేటర్లు, దేవేందర్‌గౌడ్, దర్గ దయాకర్‌రెడ్డి, కొంపెల్లి వెంకట్‌గౌడ్, యాదగిరిగౌడ్, శారదాగౌడ్, నందితగౌడ్, బృందాకర్‌గౌడ్, వేముల నాథంగౌడ్, పల్లె బాల్‌రాజ్‌గౌడ్, పాపన్న ఉత్సవ కమిటీ సభ్యులు, తుంగతుర్తి రవి, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న స్థానిక నేతలు

ఆల్వాల్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ అన్నారు. 374 జయంతి సందర్భంగా ఆల్వాల్ చౌరస్తాలోని పాపన్నగౌడ్ విగ్రహానికి ఆయనతో పాటు గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిరాంగౌడ్ నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలు, రాజకీయ సామాజిక సమానత్వం, కులమతాల వివక్ష లేకుండా రాజ్యాధికారంలో భాగం కావాలని తపించిన మహనీయుడిగా చరిత్రలో నిలిచారన్నారు. లక్ష్మణ్‌గౌడ్, నిమ్మ అశోక్‌రెడ్డి, సీఎల్.యాదగిరి, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఈసీఐఎల్ చౌరస్తాలో శివకుమార్‌గౌడ్



హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్



పాపన్నగౌడ్ విగ్రహం వద్ద..

కాంగ్రెస్ కమిటీ విస్తరణ నియామకాలు



నియామకపత్రాలను అందజేస్తున్న దృశ్యం

మల్లాపూర్ : మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ విస్తరణ నియామక కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు సాయికిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మల్లాపూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా దొంతి మధుసూదన్‌రెడ్డి, విక్టరీ జోష్, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్, నిర్వాహక కార్యదర్శిగా బ్రహ్మాచారిలను నియమిస్తూ.. నియామకపత్రాలను అందజేశారు. నాయకులు నెమలి అనిల్‌కుమార్, బెల్లం శ్రీనివాస్, సద్గుణరావు, మొసలి శ్రీనివాస్‌రెడ్డి, కోయలకొండ రాజేష్, మనోహర్, సంపత్‌గౌడ్, వినీష్‌యాదవ్, జయంత్‌గౌడ్ పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలో అనంతమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.2,50,000 ఎల్‌ఓసీ పత్రాన్ని ఆదివారం ఆమె కుటుంబసభ్యులకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి అందజేశారు. సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదన్నారు. నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, నాయకులు జాఫర్, ప్రవీణ్‌చారి, శ్రీమంత్ పాల్గొన్నారు.

మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్‌గౌడ్ సీఎంఆర్‌ఎఫ్ సహాయనిధి నుంచి వైద్యఖర్చుల నిమిత్తం ఎస్. ఎల్లమ్మకు రూ.54000 వేలు ముంజూరైన చెక్కును ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నేతలు కుర్ర శ్రీకాంత్‌గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఆదుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ కట్టడం సీజ్ !

ఆల్వాల్: ఆల్వాల్ మున్సిపల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై జీహెచ్‌ఎంసీ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఓల్డ్ ఆల్వాల్ ప్రధాన రహదారిపై నిర్మించిన వాణిజ్య భవనాన్ని సీజ్ చేశారు. అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదని టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు.



ఎంపీ ఈటలకు రాఖీ శుభాకాంక్షలు



అల్వాల్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు యాప్రాల్ బీజేపీ నాయకురాలు డాక్టర్ ధనలక్ష్మి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



సుదర్శనహోమం పూర్ణాహుతిలో రుత్వికులు

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాల్గవరోజు సుదర్శన హోమం, పూర్ణాహుతి, చక్రస్నానం, వసంతోత్సవం, మహాకుంభ సంప్రోక్షణ, సాయంత్రం పుష్పయాగం, డోలోత్సవం, దర్బార్‌సేవ తదితర పూజా కార్యక్రమాలు అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సోమవారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, శ్రీనివాస గద్యం, మంగళాశాసనంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఈవో రవీందర్‌రెడ్డి ప్రకటించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్వామివారిని దర్శించుకున్నారు.